క్లుప్తంగా

నేడు శానంపూడిలో పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలం శానంపూడిలో ఈనెల 25వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రైల్వే అండర్‌పాస్ ప్రారంభం రేపు

ఉలవపాడు: మండల పరిధిలోని ఉలవపాడు-రాజుపాలెం మధ్య గల రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జిని సోమవారం ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారి రాంబాబు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలియచేశారు. బ్రిడ్జిని జాతికి అంకితం చేసే కార్యక్రమంలో అంతా పాల్గొనాలని కోరారు.

వైభవంగా కాలభైరవ స్వామి ఉపాలయ శంకుస్థాపన



శంకుస్థాపనలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

సింగరాయకొండ(మర్రిపూడి): పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రాంగణంలో శనివారం కాలభైరవస్వామి ఉపాలయ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ చైర్మన్ పామర్తి మాధవరావు తెలిపారు. దాతల సహకారంతో గుడిని నిర్మిస్తున్నట్లు ఈఓ పి.కృష్ణవేణి వివరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆదిపోగు మాల కొండయ్య, మట్టా సుబ్బారావు, రాజు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

80 మందికి వైద్య పరీక్షలు



మహమ్మందాపురంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సందీప్

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలో భాగంగా శనివారం మహమ్మదాపురం గ్రామంలో 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి ముందు ఇంటింటికీ తిరిగి వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్ సందీప్, ఆరోగ్య సిబ్బంది. ఆశావర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.7,94,261

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆదాయం శనివారం రూ.7,94,261 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.26,160, తలనీలాలు రూ.30,450, ప్రత్యేక దర్శనం రూ.2,13,700, లడ్డూ ప్రసాదాలు రూ.1,84,410, అన్నదానం రూ.2,47,561, రూం అద్దెలు రూ.31,880లు, ఇలా వివిధ విరాళాలు కలిపి రూ.7,94,261 వచ్చినట్లు తెలిపారు.

విద్యార్థులకు స్మార్ట్ వాచ్‌ల పంపిణీ



దాతలు అందించిన స్మార్ట్ వాచ్‌లతో విద్యార్థులు

పీసీపల్లి: పాఠశాల పూర్వ విద్యార్థి ఆర్థికంగా స్థిరపడడంతో పాఠశాలలో చదివే ప్రస్తుత విద్యార్థులకు స్మార్ట్‌వాచ్‌లు అందజేశారు. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని నేరేడుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన స్వర్ణయానాది- స్వర్ణ నాగరత్నమ్మ కుమారుడు అశోక్ ఉన్నతమైన ఉద్యోగంలో స్థిరపడ్డారు. అందుకు కారణమైన తన పూర్వ కళాశాలకు ఎంతో కొంత సాయపడేందుకు నేరేడుపల్లి పాఠశాలలో పదో తరగతి విద్యనభ్యసిస్తున్న 75 మంది విద్యార్థులకు రూ.25000 విలువ చేసే స్మార్ట్ వాచ్‌లు అందజేశారు. హెచ్ఎం టి. అంజనీదేవి, పావని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



శింగరపాలెం వద్ద రోడ్డు పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

- తిమ్మారెడ్డిపాలెం నుంచి అయ్యవారిపల్లె వరకు
- రూ.7.77 కోట్ల పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

లింగసముద్రం: గ్రామాలకు సౌకర్యవంతంగా తారు రోడ్లను నిర్మిస్తూ అభివృద్ధి పథంలో నడిచేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని తిమ్మారెడ్డిపాలెం నుంచి వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లె వద్ద ఉన్న జాతీయ రహదారి వరకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.7.77 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు పనులను శింగరపాలెం వద్ద ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అనుసంధానం చేస్తూ అయ్యవారిపల్లె వద్ద ఉన్న జాతీయ రహదారివరకు 10.17 కిలోమీటర్ల వరకు రూ.7.77 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ రోడ్డు పనులు కొన్ని కారణాల వలన ఆలస్యం జరిగిందని, అయినా రోడ్డు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోడ్డు పూర్తయితే లింగసముద్రంతో పాటు పలు గ్రామాల ప్రజలు మాలకొండకు, పామూరుకు వెళ్ళేందుకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రోడ్డు సౌకర్యం సక్రమంగా ఉండాలన్నారు. అంతేకాకుండా మండలంలోని రాళ్లపాడు గ్రామానికి వెళ్ళే లింకు రోడ్డు, చినపవని నుంచి అన్నెబోయినపల్లె వెళ్ళే రోడ్డు పనులు కూడా జరుగుతున్నట్లు చెప్పారు. ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్య, పంచాయతీరాజ్ డీఈఈ రమణయ్య, తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీఓ శేషుబాబు, ఎంపీటీసీ దగ్గు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు కేశంరెడ్డి పద్మావతి, డి.మల్లికార్జున, డేగా వెంకటేశ్వర్లు, పులి పెదరాఘవు, వంటేల శ్రీను, వైఎస్సార్ సీపీ కన్వీనర్ పి.తిరపతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వి.క్రిష్ణారెడ్డి, కాంట్రాక్టర్ రత్తయ్య, నాయకులు పాల్గొన్నారు.

15 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన నాయకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంటే ప్రజలంతా ఉన్నారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని జాళ్లపాలెం పంచాయతీ మునిలిపల్లిలో కాకర్ల వెంకటయ్య, దిబ్బమడుగు గురవయ్య, పెద గురవయ్య, బాల గురవయ్య, గంగయ్య, గురునాథం, ఆల మాలకొండయ్య , 15 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో శుక్రవారం రాత్రి చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎల్లాప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఎవరూ ఎలాంటి అపోహలకు చోటివ్వవద్దన్నారు. టీడీపీ, జనసేన ఒక్కటై వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని ఆపలేరన్నారు. ప్రజల దీవెనలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మెండుగా ఉన్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్ నాపై నమ్మకం ఉంచి నన్ను ఇన్‌చార్జ్‌గా ఉంచారన్నారు. మీరంతా నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మీ రుణాన్ని తీర్చుకుంటానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ యక్కంటి ఆదినారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



మలినేనిలో కాలేజీలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీఐ రంగనాథ్

సింగరాయకొండ(మర్రిపూడి): ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ ఆదివారం నిర్వహించనున్న గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు సీఐ దాచేపల్లి రంగనాథ్ తెలిపారు. మండలంలో మలినేని సుశీలమ్మ మహిళా ఇంజినీరింగ్ కాలేజీ, పీఎస్‌సీఏ డిగ్రీ కాలేజీల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని మలినేనిలో 500 మంది, పీఎస్‌సీఏలో 400 మంది పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. బందోబస్తులో ఎస్సైలు సహా 20 మంది సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై టి.శ్రీరామ్, ఏఎస్సై షేక్ ఖాదర్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

దశదిన కర్మకు హాజరైన తాటిపర్తి



పుష్పావతి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తాటిపర్తి చంద్రశేఖరరావు

జరుగుమల్లి: మండల కేంద్రమైన జరుగుమల్లిలో పులి పుష్పావతి, పులి సుందరరావు దశదిన కర్మ శనివారం నిర్వహించగా యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ హాజరయ్యారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు దుంపా అనిల్‌కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ పులి భిక్షాలు, భాస్కర చౌదరి, శంకర రెడ్డి, పెద్దారవీడు మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలి



బాలికలతో మాట్లాడుతున్న జీసీడీఓ ప్రమోద

మర్రిపూడి: ఇంటర్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలని జీసీడీఓ ఎం.ప్రమోద సూచించారు. మండలంలోని రావిళ్లవారిపాలెం గ్రామంలో కేజీబీవీని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలన్నారు. పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పంచతంత్రం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి కె.సీతాబాయి, ఉపాధ్యాయురాలు సంధ్య ఉన్నారు.

బియ్యం అందజేత

వెలిగండ్ల: దాతల దాతృత్వం అభినందనీయమని ఎంఈఓలు దాసుప్రసాద్, దేవిరెడ్డి రామిరెడ్డి అన్నారు. మండలంలోని కంకణంపాడు పాఠశాల (జనరల్) పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు సర్నె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దాతలు బియ్యం వితరణ చేశారు. ఏరువ సుబ్బారెడ్డి, నన్నెసాని దేవయ్య, సోము తిరుపతమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, బహునాథం శివ రామయ్య నాగమ్మల జ్ఞాపకార్థం వెంకటాచారి, మూరం పెద నాగయ్య జ్ఞాపకార్థం నాగార్జున, పూర్వ విద్యార్థులు నవీన్, చిలకల మహేంద్ర, గ్రామస్తుల సహకారంతో 17 బస్తాల మసూర బియ్యం అంజేశారు. వీరిని ఎంఈఓలు దాసుప్రసాద్, దేవిరెడ్డి రామిరెడ్డి అభినందించారు.

దద్దాలకు పాస్టర్స్ అసోసియేషన్ మద్దతు



డాక్టర్ దద్దాల నారాయణ, చింతల చెరువు సత్యన్నారాయణ రెడ్డిని సన్మానిస్తున్న పాస్టర్స్ యూనియన్ నాయకులు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కు కనిగిరి డివిజనల్ పాస్టర్స్ అండ్ యువాంజలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు దద్దాల నారాయణ యాదవ్‌ను శనివారం కలిశారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పూర్తి స్థాయిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి దద్దాల నారాయణ గెలుపునకు పూర్తి సహకారం అందించి, అండగా నిలబడతామని వెల్లడించారు. సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలోనే తమకు మేలు జరిగినట్లు యూనియన్ నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల న్యాయం జరిగిందన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుల, మత, వర్గ పార్టీల కతీతంగా సంక్షేమ ఫలాలను అందచేసినట్లు చెప్పారు. సామాజిక సాధికరత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిందని వివరించారు. అనంతరం పాస్టర్స్ యూనియన్ నాయకులు డాక్టర్ దద్దాల నారాయణను, ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చింతల చెరువు సత్యన్నారాయణ రెడ్డిని, పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకట రత్నంను ఘనంగా సన్మానించారు. పాస్టర్ యూనియన్ నాయకులు పి. ఏసుదాసు, బి. రూబేన్. జయప్రభు, వై. సుధాకర్, జి. రత్నం, వి. చిన్నయ్య, లాజర్, కృపావరం , బాబు పాల్గొన్నారు.

వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం



వలంటీర్లను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి



లింగసముద్రంలో వలంటీర్లను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

కనిగిరి రూరల్: వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శనీయమని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 8వ సచివాలయం ఆవరణలో శనివారం వలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలను అందచేసి, ఘనంగా సన్మానించారు. అనంతరం పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ప్రజలకు పరిపాలన చేరువ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం రావాలంటే వలంటీర్ల, సచివాలయ వ్యవస్థతోనే సాధ్యమనే ధృడ సంకల్పంతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వలంటీర్లు మరింత ఉత్సాహంతో ప్రజలకు, ప్రభుత్వానికి వారధుల్లా పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయాల్సిన బాధ్యత వలంటీర్లదేనన్నారు. సంక్షేమథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరలా సీఎం కావాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. డానియల్ జోసఫ్, వైస్ చైర్మన్లు పులి శాంతి, ఆర్. మాణిక్యరావు, కౌన్సిలర్లు పసుపులేటి దీప, దేవకి రాజీవ్, శ్రీరాం సతీష్, చింతం శ్రీను, ఎస్కే ఖాజా, దాసరి మురళి, రామనబోయిన శ్రీను, పులి శ్రీను, పెన్నా ఏడుకొండలు, నక్కా రామకృష్ణ, కన్వీనర్లు ప్యారీ జాన్, కనమర్లపుడి లక్ష్మీ మోహన్, మన్సూర్, మేనేజర్ ప్రసాద్, అడ్మిన్లు పాల్గొన్నారు.

లింగసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని పెంపీపీ పెన్నా క్రిష్ణయ్య అన్నారు. శనివారం లింగసముద్రం-1 సచివాలయం పరిధిలోని వలంటీర్లకు ఎంపీడీఓ శేషుబాబు ఆధ్వర్యంలో సేవారత్న, సేవామిత్ర అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతీ 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించి వారి అవసరాలు తీర్చేందుకు, సేవలు అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా ఇళ్ళకు అందించే విధంగా వలంటీర్ల పాత్ర ఎంతో ఉందన్నారు. సర్పంచ్ పులి పెదరాఘవులు, కన్వీనరస్ పిచ్చపాటి తిరపతిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా లక్ష తులసీ పూజ



ప్రత్యేక అలంకరణలో వేణుగోపాలస్వామి



సామూహిక సత్యన్నారాయణ వ్రతంలో పాల్గొన్న దంపతులు

కందుకూరు: మాఘ పౌర్ణమి పురస్కరించుకుని పట్టణంలోని పొట్టి శ్రీరాములు పెద్దబజార్‌లో గల రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం లక్ష తులసీ పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్‌స్వామి స్వామివారికి అభిషేకం, అష్టోత్తరం, లక్షతులసీ పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళా భక్తులు గీతా పారాయణం చేశారు. మాఘ మాసం ఎంతో విశిష్టమైన మాసమని, శ్రీకృష్ణుడికి ఈ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంలో ఎంతో విశిష్టత ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ గొల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. పెద్దబజార్‌లోని కోదండ రామాలయంలో శనివారం సామూహిక సత్యన్నారాయణ వ్రతాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. పూజారి శ్రీరామ చంద్రాచార్యులు మాట్లాడుతూ ప్రతి మాఘ పౌర్ణమికి కోదండ రామాలయంలో సామూహిక వత్రాన్ని నిర్వహిస్తామని, ఈ వ్రతంలో పాల్గొన్న వారికి ఎంతో మంచి జరుగుతుందన్నారు. ఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటల పెంపకంపై దృష్టి సారించాలి

- ఎంపీడీఓ సుదీప



గంగపాలెంలో పండ్ల తోటలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సుదీప

మర్రిపూడి: పండ్ల తోటల పెంపకంపై రైతులు దృష్టి సారించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఎంపీడీఓ ఎస్.సుదీపా పేర్కొన్నారు. శనివారం గంగపాలెం గ్రామంలో అలికేపల్లి సుబ్బమ్మ, బాలకోటమ్మ, వనిపెంట బాలకోటయ్య, సుశీలకు చెందిన పండ్ల తోటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 5 ఎకరాల్లోపు భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులకు అదనపు ఆదాయం పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. అంతర తపంటలు సైతం సాగు చేసుకుని ఆదాయాన్ని పొందవచ్చన్నారు. పండ్ల మొక్కలను జాగ్రత్తగా సంరక్షించుకుంటే ప్రతి నెలా సంరక్షణ బిల్లులు, వాటరింగ్ బిల్లులు చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఆమె వెంట ఏపీఓ రాంబాబు, రైతులు ఉన్నారు.

దాతల సాయంతో డీప్ బోర్ల ఏర్పాటు



మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో బోర్లు వేయిస్తున్న చైర్మన్, దాతలు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో దాతల సాయంతో శనివారం రెండు డీప్ బోర్లు వేశారు. ఈసందర్భంగా బోర్ల ఏర్పాటును ప్రారంభించిన ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ మాట్లాడుతూ మార్చి 8వ తేదీన మహాశివరాత్రి పర్వదినానికి భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కాగా ఆలయ ప్రాంగణంలో వర్షాభావ పరిస్థితులతో నీటి సమస్య ఉండగా దాతలను బోర్ల ఏర్పాటు కోరినట్లు తెలిపారు. దీంతో దాతలు సుమారు రూ.1.25 లక్షలతో మిరియం వెంకటనారాయణ, గాయత్రి దంపతులు, మరో బోరును జిలకర నారాయణ, పద్మ దంపతులు వారే వేయించినట్లు చైర్మన్ తెలిపారు. కొమ్మినేని వెంకట్రావు, చేవూరి శ్రీనివాసులు, తోట వెంకటేష్, విజయమ్మ, పలువురు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఆకుపూజ



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

పామూరు: మండల కేంద్రమైన పామూరు శ్రీమదన వేణుగోపాలస్వామి ఆలయంలోగల అభయాంజనేయస్వామి వారికి శనివారం రాత్రి అర్చకులు నారాయణ సత్యబాబుస్వామి వేదమంత్రాల నడుమ ఆకుపూజ నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించి సింధూరం తీర్చిదిద్దారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహ మూర్తికి ఆలయ ఉత్సవం నిర్వహించారు.

గ్రంథాలయానికి నీటి మోటార్ వితరణ

కనిగిరి రూరల్: గ్రంథాలయ అభివృద్ధికి దాతల సహకారం ప్రశంసనీయమని గ్రంథపాలకుడు ఎస్కే అమ్మద్ షరీఫ్ అన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో నీటి సమస్య పరిష్కారంకు దాతలు కవులు కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎస్కే గయాజ్ బాషా, కొండ్రెడ్డి నాగిరెడ్డి, బృంగి సుబ్రహ్మణ్యం, ప్రసాద్ రెడ్డి, రవికుమార్, అంబటి పొలిరెడ్డి, పాపసాని శ్రీనివాసులరెడ్డి శనివారం వాటర్ మోటార్ బహూకరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మోటార్‌ను అందిస్తున్న దాతలు

దొంతులమ్మ గుడిలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజల్లో చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: మాఘ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్థానిక దొంతులమ్మ మఠంలో జరిగిన శివ పార్వతుల కళ్యాణోత్సవంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు, ఆర్ఎంపీ వైద్యులు ద్రోణాదుల చెంచులు నిర్వహించిన విశిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, విజేత విద్యా సంస్థల అధినేత పసుపులేటి అరుణోధర్, మదర్ థెరిస్సా సేవా సమితి అధ్యక్షుడు ఎస్.ఎస్. రసూల్, సభ్యులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, అద్దంకి రంగబాబు, చెరుకూరి వెంకట నారాయణ, అద్దంకి బాల రంగయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
కందుకూరు డివిజన్
90102 24456
Office mail : sakshiongads@gmail.com